# జవాబు చెప్పబడని ప్రశ్నలు

నరుడు తన మనస్సును ఉపయోగించి దేవుడు ఉన్నాడని తెలిసికోగలడు. ఏది యెలాగున్నా, భూలోకానికి సమాచారాన్ని దిగుమతి చేసికొనకుండ, తన అతి ప్రాముఖ్యమైన ప్రశ్నలకు జవాబు లేని పేదగా ఉంటాడు.

## విశ్వం యొక్క ఆరంభం

ఏదైనా ఆధారములేక నరుడు, ఈ విశ్వం ఉనికిలోనికి ఎలా వచ్చిందో ఎరుగలేడనేది విదితమే. విశ్వం గుంజులోనుండి వచ్చిందని, మరియు భూమి రెక్కలుగల గుడ్డు పగలడంతో ఏర్పడిందని మోషే యొక్క ఐగుప్తు ప్రొఫెసర్లు బోధించారు. పదార్థం విశ్వానికి మూలమని అరిస్టోటల్ ఉపదేశించాడు. "తటాలున సంభవించునట్టి పరమాణువుల సమూహపు" ఫలితంగా విశ్వం ఏర్పడిందని ప్రాచీన గ్రీకు తాత్వికుడైన జెనో అన్నాడు. స్ప్రింగువంటి అస్పష్టముగానుండెడు మబ్బులు క్రమేణా గ్రహణమువలె ఘనీభవించాయని 1796లో ఫెరే లాప్‌లాస్ అన్నాడు. సూర్యునినుండి పడిపోయే ఎగురుడు పదార్థం క్రమేణా చల్లబడి గ్రహాలుగా ఏర్పాడ్డాయని 1900ల్లో ఎఫ్. ఆర్. మౌల్టన్ మరియు టి. సి. చాంబర్‌లిన్ స్థిరపరచారు. 1960లో, హైడ్రోజన్ వాయువునుండి విశ్వం పరిణామం చెందినదని స్థిరంగా చెప్పబడింది.

విశ్వానికి సంబంధించిన ఊహలన్నీ, పదార్థం యొక్క వృద్ధిగానే చర్చింపబడినట్టు గమనించవచ్చు. అయితే పదార్థం ఉనికిలోనికి ఎలా వచ్చిందో అది చర్చింపబడలేదు. పదార్థం గుజ్జో, రెక్కలుగల గుడ్డో, స్ప్రింగ్‌వంటి అస్పష్టమైన మబ్బులో, పరమాణువులో, లేక సూర్యునినుండి కూలివచ్చిన కుప్పో, లేక హైడ్రోజన్‌నో – ఏ ఒక్కడును ఆ పదార్థం ఎలా కలిగిందో వివరించలేదు. పలు రకాలైన వాయువుల "ప్రారంభపు అవ్యక్త స్థితి" నుండి పదార్థం వచ్చియుంటుందని పండితులు ఊహిస్తారే గాని, ఆ వాయువులకు ఆరంభమేదో వారు వివరింపలేదు. ఆ వాయువులు అక్కడ ఉన్న తరువాత ఏమి జరిగియుంటుందో వారు ఊహిస్తారు. హైడ్రోజను అసలైన వాయువు అని ఊహించి వారు దాన్ని గుర్తిస్తారు. "వాస్తవంగా, దానికి ముందుగా ఏదో ఉండి తీరాలి" దానికి ముందుగానున్న ఒకానొకటి ఏమి, అది ఎలా ఉనికిలోనికి వచ్చింది అనే విషయాలు విజ్ఞాన శాస్త్రవేత్తలకు తెలియదు. విశ్వం యొక్క ఆరంభాన్ని గూర్చి పండితులు ఏమి చెప్పారో చదివిన మీదట, తాను ప్రారంభించిన చోటునుండి పరిష్కారానికి సమీపంగా రానే లేదు.

పరిమితియైన మానవ వివేకంవలన మానవులకు లభ్యమయ్యే ఆధారాలతో సమస్య పరిష్కరింపబడలేదనే సాకు చెప్పబడవచ్చు. విశ్వం ఎలా వచ్చిందో తనకు తెలియదని

నరుడు అంగీకరించి తీరాలి. భూలోకానికి వెలుపటినుండి సమాచారం అందింపబడకుండ ఎరుగగలిగే మార్గం లేక నిరీక్షణ వానికి లేదు.

## నరుని ఆరంభం

తాను ఎలా ఉనికిలోనికి వచ్చాడో సహాయము లేకుండ మనిషి ఎరుగలేడని తెలుస్తుంది. "అవలక్షణమైన చిన్న పాలియోసినే ఎలుక" "మానవ జాతి యావత్తుకు పితామహుడైయున్నట్టు" ఇరవైయవ శతాబ్దంలో చెప్పబడింది. ఈ ఎలుకకు ముందటిది "బ్రతికి బ్రదకనట్టు ప్రాణమున్న మెత్తని పదార్థం" యొక్క పుట్టుపూర్వోత్తరాలు దాటింప బడతాయి. "ఈ మెత్తని పదార్థం జీవమున్న కణముల రసానికి సంబంధించిన," ఆరంభ కొలనులనుండియు, ఆ రసాలు నిర్జీవమైన రసాయనాలనుండియు, ఆ రసాయనాలు హైడ్రోజన్ వాయువునుండియు వచ్చినవన్నా, మానవుని ఆదికి సంబంధించిన ప్రశ్నకు యింకను జవాబు చెప్పలేదు. మనిషిని హైడ్రోజన్ దగ్గరకు కుదించామనుకో, హైడ్రోజన్ యొక్క ఆది ప్రశ్నతోనే మిగిలిపోతుంది. విశ్వాన్ని గూర్చిన ప్రశ్నకు ఎలా జవాబు చెప్పలేదో, నరుని ఆరంభాన్ని గూర్చిన ప్రశ్నకు అలాగే జవాబు చెప్పలేదు.

## నీతి - సన్మార్గం

తగిన ఆధారము లేక నరుడు సన్మార్గపు విధానాన్ని ఎరుగలేడని తెలుస్తుంది. స్వభావసిద్ధంగా, తప్పు, ఒప్పులను గూర్చిన కొన్ని వాస్తవాలు నరుడు ఎరుగును; అయితే అలాటి తెలివి మారెడు స్వభావముగలది, చాలనిదియునైయుంటుంది. నిజమైన నైతిక విధానాన్ని నిర్మించలేని మానవ అసమర్థత. నీతి విషయములో దేవుడు ఆజ్ఞాపిస్తాడని గ్రీకు తాత్వికులైన సోక్రటీస్, ప్లాటో అనేవారు నిరీక్షించేలా చేసింది.

తన సొంత తార్కిక జ్ఞానం యొక్క వెలుగుచే మనిషి నడిపించబడినప్పుడు, అతని చట్ట సముదాయం దాదాపు ఎల్లప్పుడు స్వార్థపరమైనదియు, స్వనాశనం చేసికొనునదియునై ఉంటుంది. అనేక జనములలో, పగ తీర్చుకొనడం, శత్రువులను నాశనం చేయడం ఆచరింపబడుతుంది. దయ చూపించడమనేది బలహీనతగా ఎంచబడుతుంది. అసత్యము లేక అబద్ధము కొన్ని సార్లు విజయంగా కన్పిస్తుంది. దోపిడి, మోసము, లోలోపల అంగీకారం పొందుతుంది కొన్ని సార్లు బహిరంగంగా కూడా అంగీకరింపబడుతుంది. త్రాగుబోతుతనం అవమానకరమైనదిగా ఎల్లవేళలా భావింపబడడం లేదు. మరియు జారత్వం లోలోపల అంగీకరింపబడుతుంది బహిరంగంగా చూచి చూడనట్టు జరుగు తుంది. వివాహపు వాగ్దానాలు మీరకూడనివి అని భావించబడడంలేదు. కొందరికైతే ఆత్మహత్య సద్గుణంగాను మరియు దీవెనగాను కన్పిస్తుంది. గర్భ విచ్ఛిన్నాలు, పిల్లలను విడిచి పెట్టడం అనేవి ఆదరణ పొందుతున్నాయి. కొందరి మధ్య భూస్థాపన కార్యాలు త్రాగితందనాలు ఆటలుగా మారిపోతున్నాయి. ప్రజలు ఎలా జీవించాలో అలా జీవించడం లేదు సరిగదా, కనీసం ఎలా జీవించాలో ఎరుగకుండానే బ్రదుకుతున్నారు. భూలోకపు

వెలుపలనుండి ఈ విషయంపై వర్తమానం రాలేదనుకో, అప్పుడు శ్రేష్ఠమైన నైతిక ప్రమాణం ఏదీ అనే ప్రశ్నకు జవాబు లేకయే నిలిచిపోతుంది.

## జీవిత గమ్యం

సహాయం పొందని నరుడు జీవిత గమ్యమేదో ఎరుగలేదని తెలుస్తుంది. జీవించడంలో ముఖ్య ఉద్దేశం అత్యున్నతమైన మేలు కొరకు వెదకడం అనేదానికంటె ఏ సమస్యయు ఎక్కువ శ్రద్ధను పొందలేదు. ప్రాచీనుల మధ్య, మనిషి యొక్క ఉనికికి గల కారణాన్ని గూర్చి దాదాపు మూడు వందల అభిప్రాయాలు రూపొందాయి. అన్వేషణ యింకను పరిశోధనా స్థాయిలోనే మిగిలిపోయింది. వెలుపటనుండి సహాయం లేకుండ, తాను యిక్కడ ఎందుకు ఉంటున్నాడో అనే ప్రశ్నార్థకంతోనే ఎల్లప్పుడు జీవించవలసియుంటాడు.

## దేవునితో సంబంధం

సహాయము పొందని నరుడు దేవుని ఎలా ఆరాధించాలో ఎరుగలేదని తెలుస్తుంది. వెలుపటి సహాయం లేకుండ దేవుడు ఉన్నాడని తెలిసికొనగలడు, కాని తన్ను ఆరాధించి సేవించడంలో దేవుడు ఏమి కోరుకున్నాడో అతడు ఎరుగలేడు. దేవుని ఆరాధించడంలో, మనుష్యుల విఫల ప్రయత్నాలు బహు ధైర్యంగా ఉంటాయి. వెలుపటి సహాయం లేకుండా, దేవుని అనేక దేవతలుగా మార్చే తత్వం మనిషి కలిగియుంటాడు. మన దేశంలో ముక్కోటి దేవతలున్నారని చెప్పుతారు. వెలుపటి నడిపింపు లేకుండ, పదార్థాన్ని ప్రాణమున్నదిగా, వ్యక్తిగా చేసే ఉద్దేశం నరునికి వస్తుంది. రాళ్లకు, చెట్లకు, మేఘాలకు ఆత్మ ఉన్నట్టు అలాటివారు నమ్ముతారు; చచ్చినవారినైనా, బ్రతికినవారినైనా మనుష్యులను పూజింప నారంభిస్తారు. దేవుని యొక్క బోధన లేకుండ, దేవాలయపు ఆరాధనలో జారత్వాన్ని ఒక భాగంగా మనిషి చేస్తాడు. కోపించినట్టు చెప్పబడిన దేవతలను శాంతింపజేయడానికి నరబలులు అర్పించినవాడుగా నరుడు తెలియబడ్డాడు. నరుని తన సొంత మూలాలకు వదలిపెట్టితే, దేవుని ఎలా ఆరాధించి సేవించాలనే ప్రశ్న జవాబు లేకుండానే మిగిలి పోతుంది.

## అమరత్వం

సహాయం పొందని నరుడు అమరత్వాన్ని గూర్చి ఏ నిశ్చయత లేనివాడుగా మిగిలి పోతాడని తెలుస్తుంది. మామూలుగా ఉన్న జనులందరు నిరంతరం జీవించ నిరీక్షిస్తారు, కాని వెలుపటి సహాయం లేకుండ, తరువాత జీవితాన్ని గూర్చిన ఏ యోగ్యతా రుజువు లేదు. యోబు 14:14లో జవాబు లేని ప్రశ్నను మనం యిలా చూస్తాం: "మరణమైన తరువాత నరులు బ్రతుకుదురా?"

## ప్రశ్నలు

మనుష్యుని యొక్క అతి ప్రాముఖ్యమైన ప్రశ్నలు – విశ్వం యొక్క పుట్టుక, నరుని యొక్క ఆరంభం, నీతి లేక సన్మార్గము, అత్యున్నతమైన మేలు, దేవునితో నరుని సంబంధము, అమరత్వము – అనేవాటికి సంబంధించినవై, ఈ ప్రశ్నలకు జవాబులు మానవ తెలివినుండి వచ్చేవి కావు. జీవితం యొక్క అర్థం తెలిసికొనడంలో సహాయం పొందని నరుడు నిస్సహాయుడైయుంటాడు. "తమ మార్గమునేర్పరచుకొనుట నరుల వశములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తనయందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు" యిర్మీయా 10:23లో స్థాపించాడు. జీవితం యొక్క అతి ప్రాముఖ్యమైన ప్రశ్నలకు బదులు చెప్పడంలో మానవ అసమర్థతను గూర్చి లోకంలో మహా మేధావులలో సోక్రటీస్, ప్లాటో, సిసెరో, డెమోక్రిటస్, మరియు జాన్ లాక్ అనేవారు వ్రాశారు.

మానవ అసమర్థత పోటీపడలేనిదిగా కన్పిస్తున్నందున, మానవ భౌతిక అవసరతలను తృప్తిపరచడానికి అకాశమునుండి వర్షమును, ఫలవంతములైన రుతువులను యిచ్చు దేవుడు వాని మానసిక, నైతిక, ఆత్మసంబంధమైన అవసరతల విషయంలో నరుని దరిద్రునిగా విడువడని తార్కిక జ్ఞానం అంటుంది. అందునుబట్టి, వెలుపలనుండి దేవుడు పనికట్టుకొని దేవుని పరిమితి జీవుల అవసరతలను తీర్చడానికి తన సందేశాన్ని అందిస్తాడు. మరో విధంగా చెప్పాలంటే, నరుని పాదములకు దీపముగాను, వాని త్రోవకు వెలుగుగాను ఉండునట్లు మానవాతీతంగా దైవ ప్రేరేపితమైన బయల్పాటు లోకంలోనికి దిగివచ్చేలా చేస్తాడనడం న్యాయ సమ్మతం.

## జవాబులు

నరుడు తన కొరకు ఏమి సరఫరా చేసికోలేకపోయాడో, ఉపకారియైన సృష్టికర్త దానిని అందించాడని బైబిలును పరీక్షించితే తెలుస్తుంది. సాధారణమైన మనిషి జంతువు కంటే ఎంతో అధికుడు, అతడు రొట్టెవలన మాత్రమే జీవింపడు. అతని అత్యున్నతమైన అవసరతలు భౌతికమైనవి కావు; అతని అత్యున్నతమైన అవసరతల వైపుకు బైబిలు నడిపిస్తుంది. మానవ దేహానికి ప్రాణవాయువు అవసరమైనట్టే, మానవ ఆత్మకు బైబిలు కావాలి. జీవానికి, భక్తికి కావలసిన పోషక పదార్థాలన్నిటిని బైబిలు సరఫరా చేస్తుంది.